# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 12 మే, 2026 | పేజీలు : 08


## పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెట్



**ప్రజాపక్షం/తాడ్వాయి:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి మెగా వాలీ బాల్ టోర్నమెంట్ తాడ్వాయి మండలం కామారం గ్రామంలో ఏర్పాటు చేయగా ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ముఖ్య అతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్‌శాఖ వారు మెగా వాలీ బాల్ టోర్నమెంట్ కామారంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుడా మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లో పాల్గొన్లాని యువతకు సూచించారు. తాడ్వాయి మండలంలోని యువతకు పోలీస్ శాఖ వారు చాలా ప్రోత్సహిస్తున్నారని యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొన్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ దయాకర్, ఎస్ఐ జగదీష్, గ్రామ సర్పచ్ కోర్నిబెల్లి సావిత్రి, ఉప సర్పంచ్ రేగ అనిల్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తన విక్రయాల కట్టడికి కఠిన చర్యలు

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నకిలీ విత్తనాల విక్రయాలను కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నకిలీ విత్తనాల నియంత్రణ, ఫార్మర్ రిజిస్ట్రీ, పచ్చి రొట్ట ఎరువుల వినియోగం, నానో యూరియా వినియోగంపై అవగాహన తదితర అంశాలపై వ్యవసాయ, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల నియంత్రణ కోసం మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందాలు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా స్థాయిలో పోలీస్, వ్యవసాయ శాఖలతో పాటు విత్తన కంపెనీల ప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో నిరంతర మానిటరింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. నకిలీ విత్తనాల విక్రయాలు జరిగితే సంబంధిత డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ పచ్చి రొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలని, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ పురోగతిపై క్లస్టర్ వారీగా సమీక్షించిన కలెక్టర్ గోరి కొత్తపల్లి క్లస్టర్‌లో 82 శాతం నమోదు కావడం పట్ల ఏఓ సారయ్య ను అభినందించారు. జిల్లాలో ఇప్పటివరకు 67 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ జరిగిందని పేర్కొంటూ, ప్రతిరోజూ పురోగతి నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అధిక దిగుబడికి నాణ్యమైన విత్తనాల ఎంపిక కీలకమని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసి అక్రమ నిల్వలు, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ పై బాగా ఫోకస్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, ఎఎస్పీ నరేష్ కుమార్, మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, క్లస్టర్ ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

**ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి :** ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటర్మీడియట్ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతి రాజ్, వైద్య తదితర శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13 నుండి 21 వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. మహా దేవపూర్, కాటారం, భూపాలపల్లి, చిట్యాల మండలాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం 913 మంది, రెండో సంవత్సరం 306 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో కొమురవెల్లి పంచాయతీ కార్యదర్శి



గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఎసిబి అధికారులు

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** అవినీతి దాహంతో అక్రమాలకు పాల్పడుతూ కొమురవెల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏసీబీ వలలో చిక్కాడు.సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే 10 వేల రూపాయల నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండేడ్‌గా పట్టుబడ్డ కార్యదర్శితో పాటు గ్రామ సర్పంచ్ భర్త కూడా అరెస్టు సిద్దిపేట జిల్లాలో కలకలం రేపింది.ఏసీబీ డిఎస్పీ సుదర్శన్ మెదక్ రేంజ్ అధికారి తెలిపిన వివరాల మేరకు..కొమురవెల్లి గ్రామానికి చెందిన పిర్యాధు దారుడి ప్లాట్‌లో గ్రామ పంచాయితీ వారు డ్రైనేజీ పైపులైన్ వేశారు.పైపులైన్ అక్కడి నుండి తొలగించాలనే అధికారిక పని కోసం పంచాయితీ కార్యదర్శి గడ్డం రాజు గౌడ్ (A1) 10 వేల రూపాయలను డిమాండ్ చేశారు.భాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో సోమవారం పక్కా ప్రణాళికతో అధికారులు నిఘా పెట్టారు.పంచాయితీ కార్యదర్శి ఆదేశాల మేరకు సర్పంచ్ గొల్లపల్లి పద్మ భర్త గొల్లపల్లి ఆంజనేయులు (A2) పది వేల రూపాయల నగదును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిద్దరిని రెడ్ హ్యాండెడ్ పట్టుకుని లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడిలో ఏసీబీ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కోర్టుకు హాజరు పరచనున్న ఏసీబీ అధికారులు..**
విధి నిర్వాహణలో అవినీతికి పాల్పడి అనుచిత లబ్దిని పొందేందుకు ప్రయత్నించినందుకు పంచాయితీ కార్యదర్శి రాజు గౌడ్, సర్పంచ్ భర్త ఆంజనేయులును అధికారులు అరెస్టు చేశారు. వారిని హైదరాబాద్‌లోని ఏసీబీ ప్ర త్యేక కోర్టులో హాజరుపరుచనున్నట్లు అధికారులు తెలిపారు.

**అవినీతిపై పిర్యాధు చేయండి..**
ఏ ప్రభుత్వ ఉద్యోగి అయిన లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నెం.1064కు పిర్యాధు చేయాలని ఏసీబీ అధికారులు కోరారు.పిర్యాధు దారుల వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని భరోసా ఇచ్చారు.

## హాస్టల్ ఆకస్మిక తనిఖీ

### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**ప్రజాపక్షం/హనుమకొండ :** విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతి, ఆహార సదుపాయాలు నాణ్యతతో ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు.సోమవారం హనుమకొండ సుబేదారిలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ బాలుర కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని కిచెన్ షెడ్, ఆర్వో వాటర్ ప్లాంట్, టాయిలెట్లు, డార్మెటరీలను పరిశీలించి, నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన కూరగాయలు, పప్పులు, బియ్యం తదితర ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, స్టోర్‌లో ఉన్న నిల్వలు మరియు రికార్డుల్లో నమోదైన వివరాల మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. అలాగే పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాల నిర్వహణ సరిగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత వార్డెన్ హాల్ సింగ్‌కు నోటీసు జారీ చేయాలని డీటీడీవో ప్రేమకళను ఆదేశించారు.హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏ కళాశాలలో చదువుతున్నారు, భోజనం మరియు స్నాక్స్ సమయానికి అందుతున్నాయా, ఆహార నాణ్యత ఎలా ఉందనే అంశాలపై ఆరా తీశారు. అదే విధంగా వారానికి ఎన్నిసార్లు చికెన్, మటన్, గుడ్లు అందిస్తున్నారో వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెరుగైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులకు అన్నారు. విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.



# టెండర్లలో అవకాశం కల్పించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో తీసుకువచ్చి జీవో 17ను రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు టెండర్లలో అవకాశం కల్పించాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భాషపంగు మహేందర్, కాంట్రాక్టర్ వేల్పుల ఐలయ్యలు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 17ను విద్యాశాఖ రంగంలో తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని విద్యా సంస్థల్లో అవకాశం లేకుండా చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు చెందాల్సిన వాటాను వారికి కెటాయించకుండా గుజరాత్ రాష్ట్రంలోని మఫ్పత్ లాల్ కంపెనీకి లోపాయి కారంగా టెండర్లను అంటపెడుతూ మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలకు టెండర్లలో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అసోసియేషన్ సభ్యులు గుండె రామనర్సయ్య, వేల్పు గొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని తొర్రూరు ఆర్డీఓ గణేష్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానికుల నుంచి 13 దరఖాస్తులు అందాయి. తొర్రూ రు, పెద్దవంగర, నెల్లికుదురు, దంతాలపల్లి, మరిపెడ, చిన్నగూడూరు, నర్సింహులపేట మండలాలకు చెందిన వారు దరఖాస్తులు అందించారు. అర్జీదారుల దరఖాస్తుల్లో పేర్కొన్న సమస్యలపై పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆర్డీఓ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ గణేష్ మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. పరిష్కరించలేని సమస్యలు ఉంటే వెంటనే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. వచ్చిన దరఖాస్తులకు నెల రోజుల్లో పరిష్కారం చూపాలన్నారు. ప్రజవాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, అనుమతులు లేకుండా గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేస్తామని చెప్పారు.

**నకిలీ భూ పత్రాలు సృష్టించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి : బాధితుడు బానోతు ధర్మానాయక్**

మండలంలోని కంఠాయపాలెం గ్రామ శివారు సీత్య తండాకు చెందిన భానోతు ధర్మానాయక్‌కు తండాలో రెండు ఎకరాల భూమి వారసత్వంగా సంక్రమించింది. తన కుమారుడు, కోడలుకు ఇటీవల తగాదాలు కాగా దాన్ని ఆసరగా చేసుకున్న తండాకు చెందిన బానోతు వెంకన్న, నకిలీ భూ కాగితాలు సృష్టించి రెవెన్యూ అధికారులకు తప్పుడు సమాచారం అందించిన వారిపై పట్టా చేయించుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. న్యాయబద్ధంగా ధర్మానాయక్ సంక్రమించిన భూమిని ఇతరుల పేరటి పట్టా చేయవద్దని వేడుకున్నాడు. ఈ ప్రజావాణిలో డీఎల్‌పీఓ పుల్లారావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధీర్‌రెడ్డి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవి, విద్యుత్ శాఖ డీఈ రవి, హౌసింగ్ ఏఈ యాకన్న, సీడీపీఓ కమలా దేవి, మిషన్ భగీరథ డిప్యూటీ ఈఈ మోహన్, ఎక్సైజ్ ఎస్ఐ శంకర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇవిఎం గోదాముల తనిఖీ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ రాహుల్ శర్మ సోమవారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు మరియు వీవీ పాట్ యంత్రాల భద్రతను పరిశీలించారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా చర్య లు, సీసీటీవీ పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు, డబుల్ లాక్ సిస్టమ్ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, యంత్రాల నిర్వహణ రికార్డులు, స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్‌లను కూడా తనిఖీ చేసి, ఎన్నికల సంగం సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు నిష్పాక్షికత కోసం ఈవిఎంల భద్రత అత్య ంత కీలకమని తెలిపారు. గోదాంలో ఉన్న అన్ని యంత్రాలు సక్రమంగా భద్రపరచబడి ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకాలు చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, న వీన్ తదితరులు పాల్గొన్నారు.

# అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు అగ్నికి అహుతి

**ప్రజాపక్షం/మరిపెడ :** అటవి శాఖ అధ్వర్యంలో నాటిన అవెన్యుఫ్లాంటేషన్ మొక్కలు అగ్నికి అహుతి అయిన ఘటన మరిపెడ మండల పరిధిలో చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకరం మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం కస్నాతండ సమీపంలో వీరారం గ్రామ ప్రధాన రహదారిపై అటవి శాఖ అధికారులు నాటిన అవెన్యు ఫ్లాంటేషన్ మొక్కలు సోమవారం అగ్నికి అహుతి అయ్యాయి.పర్యవరణ పరిరక్షణలో భాగంగా నాటిన వందలాది మొక్కలు ఇటివల వరుస ఘటనలో మంటల్లో కాలిపోవడంతో స్థానికులు అవేదన వ్యక్తం చేస్తూన్నారు.అటవిశాఖ అధికారులు మొక్కల సంరక్షణ చేపడుతున్న,సరనై పర్యవేక్షణ లేక పలుమర్లు ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నయని గ్రామస్తులు అరోపిస్తూన్నరు.తాజాగా జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో సూమరు 20 మొక్కలు పూర్తిగా కాలి బూడిద కాగా ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని వారు అన్నారు.వేసవి కాలంలో మంటలు వ్యాపించే అవాశం ఉన్న నేపద్యంలో రహదారి వేంట ఉన్న రైతులకు అవగహన కల్పించి,ఎండిన గడ్డితోలగించేలా ముందస్తూ చర్యలు చేపట్టల్సిన అధికారులు నిర్యక్షంగా వ్యవరిస్తూన్నరని పర్యవరణ ప్రేమికులు విమర్శించారు.ఇప్పటికైన అధికారులు స్పందించి కాలిన మొక్కల స్థానంలో కోత్త మొక్కలు నాటలనీ,సంరక్షించాలనీ గ్రామస్తులు కోరుతున్నరు.

## వేసవి క్రీడల శిక్షణ శిబిరం ప్రారంభం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పీఎం శ్రీ కూనూరు ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడల శిక్షణ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కాటం దేవేంద్ర మల్లారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవిలో సమయం వృథా చేయకుండా వేసవి క్రీడల శిక్షన శిబిరాన్ని కూనూరు గ్రామంతోపాటు చుట్టు పక్కల గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రిపోర్టర్ మహ్మద్ జావీద్ క్రీడాకారులకు రూ.3వేల విలువైన వాలీ బాల్, బాల్ బ్యాడ్మింటన్ బాల్స్ అందజేసినందుకు హెచ్ఎం మహ్మద్ పర్వాజ్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సాయి కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎల్లాచారి, గ్రామ క్రీడాకారులు రమేష్, స్వచ్ఛంద కార్యకర్త, ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కమిటి అద్యక్షులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్ వేదికగా ఈనెల 11 నుండి 25 వరకు నిర్వహించబడే సమ్మర్ స్పెషల్ క్యాంపు డిఈవో గిరిరాజు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ వేసవి ప్రత్యేక శిబిరంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై కుట్లు, అల్లికలు, చిత్రలేఖనం, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్, క్విజ్ కాంపిటీషన్, స్టోరీ టెల్లింగ్, మాథ్స్ సైన్స్ ల్యాబ్ సందర్శన లాంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రత్యేక వేసవి శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనిత, ఐఈబి స్పెషల్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ సుమా దేవి, ఏఎంఓ మన్మోహన్, కమలాపూర్ ఎంఈవో శ్రీధర్, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్, ఉప సర్పంచ్ మమత, ఏఏపిసి చైర్మన్ సరిత, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## వంటగదిని ప్రారంభించిన జిల్లా విద్యాధికారి



**ప్రజాపక్షం/ కమలాపూర్ :** ప్రజాపాలన విద్యా వారోత్సవాల్లో భాగంగా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రాథమిక పాఠశాల యందు నిర్మించిన మధ్యాహ్న భోజన వంటగదిని జిల్లా విద్యాధికారి గిరిరాజ్ గౌడ్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గుండె బాబు, మండల విద్యాధికారి శ్రీధర్, సర్పంచ్ సతీష్, నోడల్ ఆఫీసర్ శ్రీనాథ్, ప్రధానోపాధ్యాయులు వీరబ్రహ్మేంద్ర చారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న సర్పంచ్ కృష్ణమూర్తి



**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని చీకటాయపాలెం గ్రామ సర్పంచ్ చిదిరాల కృష్ణమూర్తి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలకు సున్నం వేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కొలుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పాఠశాల భవనాలకు సున్నం లేక వెల వెలబోతున్న తరుణంలో పాఠశాల భవనానికి కలర్స్ వేయించాలని సర్పంచ్‌ను కోరగా వెంటనే స్పందించి కలర్స్ వేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. బడిబాట విద్యా వారోత్సవాల సందర్భంగా పాఠశాలకు కలర్స్ వేయించడం సంతోషకరమన్నారు. ఉప సర్పంచ్ సరస్వతి శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరిత, ఉపాధ్యాయ బృందం రాములు, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, రాము, సభ్యులు రమేశ్, శేఖర్, గ్రామ కార్యదర్శి షబ్బీర్ మియా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## అప్పరాజుపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలం అప్పరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిదిలో గ్రామ భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.సర్పంచ్ అజ్మీరా భరత్ నాయక్ స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాలను గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ప్రారంభంచారు.గ్రామంలోని అప్పరాజుపల్లి సర్కిల్ పరిసర ప్రాంతాల్లో ఈ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా రహదారి ప్రమాదాలు అనుమానాస్పద కార్యకలాపాలు ఇతర అక్రమాలను నివారించేందుకు ఉపయోగపడుతాయని ఎస్ఐ గిరిధర్ రెడ్డి తెలిపారు.గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు.సర్పంచ్ అజ్మీరా భరత్ నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా ఈచర్యలు చేపట్టినట్లు తెలిపారు.గ్రామంలో ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్ర కుమార్ వార్డు సభ్యులు ఇస్లావత్ శ్రీను గాంధీ వెంకన్న మహేందర్ చిల్కూర్ వెంకన్న మండల స్వరూప గంగ అంజనేయులు గ్రామ నాయకలు కరుణాకర్ ఉప్పలయ్య పిట్టల వెంకన్న కోటయ్య తదితరులు పాల్గోన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని శివాలయం వీధికి చెందిన పాండవుల పద్మ ఉప్పలయ్య కుమార్తె వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది.ఈ వివాహానికి గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ వధువుకు పసుపు కుంకుమతో పాటు పట్టు చీరను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు ఆనందంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్ వార్డు సభ్యులు గార్లపాటి శిరీష పార్టీ నాయకలు ఎలమందల శ్రీనువాస్ రాసమల్ల రాములు తంగళ్ళపల్లి సునీల్ చాంద్ పాషా పాపాని శ్రీనువాస్ తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్య వారోత్సవాలలో పాల్గొని ఐఎఫ్‌పి, ఐడిపి ప్యానల్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు. కష్టపడి చదవినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయ కుమారి, కళాశాలి లెక్చరర్స్ పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలి



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటుచేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు భగీరథ అమ్మాయిని వేధించిన కేసులో పోక్సో చట్టాన్ని అమలుచేయి నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే భగీరథ్‌ని అరెస్టు చేయాలని లేదంటే తీవ్ర ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలువేరు లింగం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మల్లయ్య, శ్రీనివాస్, రాజు, సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జుంలాల్ నాయక్, రామరాజు, రాజారాం, రాజు, రాజయ్య, సురేందర్, సత్తయ్య, టోని, పోచయ్య, జైపాల్, శ్రీను, వెంకటేశ్వరు థామస్, చారి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద ధర్నా

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ముందు నినాదాలు చేస్తూ వరి కల్లాలో నిల్వ ఉన్న ధాన్యాలను వెంటనే కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు చేపట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాతావరణ మార్పులలో వర్షాల పట్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొనుగోలులో జరుగుతున్న జాప్యాన్ని వెంటనే నివారించి ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బండి సంజయ్ కుటుంబంపై పోక్సో కేసు, బిజెపి మౌనం ఎందుకు?

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బండి భగీరథపై వచ్చిన తీవ్రమైన ఆరోపణల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారని డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణ నాయక్ ప్రశ్నించారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒక మైనర్ బాలికను స్నేహం పేరుతో వంచించి అత్యాచారానికి పాల్పడ్డాడనే ఆరోపణలు అత్యంత తీవ్రమైనవన్నారు. దీనిపై బీజేపీ నాయకులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై నిష్పక్షపాత, పారదర్శక విచారణ జరగాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ని మంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు లక్ష్మి నారాయణ నాయక్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుంది



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** సమ్మర్ క్యాంప్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందించవచ్చని కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పిఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 15 రోజుల సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి ప్రారంభించారు. సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలను ఈ నెల 25 వరకు అన్ని పీఎంఎస్ పాఠశాలల్లో నిర్వహించనుండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం పదో తరగతిలో100 శాతం ఉత్తీర్ణత సాధించగా 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు అక్షయ,నవ్యశ్రీ,రమణిలను శాలువాతో ఘనంగా సన్మానించారు.స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు నేడు నాణ్యమైన విద్యా కేంద్రాలుగా మారాయని పిఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ కాళేశ్వరం విద్యార్థులు సాధించిన ఫలితాలు గ్రామానికి గర్వకారణమని అన్నారు. సమ్మర్ క్యాంప్ ద్వారా విద్యార్థులకు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, భాషా నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్,పాఠశాల ఉపాధ్యాయులు విజయశ్రీ, సువర్ణ, జ్యోతి, శిరీష, శారద, సమ్మయ్య, సిఆర్పీలు సతీష్, బానయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు,స్థానికులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పర్యావరణ హిత జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దే క్రమంలో ఏర్పాటైన మహాదేవపూర్ ప్లేట్ బ్యాంక్‌ను వాడుకుని ప్లాస్టిక్ రహిత పర్యావరణ హితంగా ప్రజలు ముందుకు వస్తున్నారు.ఇందులో భాగంగా ఎకో క్లబ్ సభ్యులు మడక మధు,బొక్కల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్నారం గ్రామ సర్పంచ్ నీర్ల ప్రభాకర్ సహకారంతో పర్యావరణ రహిత జన్మదిన వేడుకలు సోమవారం అన్నారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీరం నరేందర్,మానస దంపతుల కుమారుడు మన్విత్ రెడ్డి జన్మదిన వేడుకలు పర్యావరణ రహితంగా ప్లాస్టిక్ ప్లేట్లు,గ్లాసులను కాదని మహాదేవపూర్ ఎకో క్లబ్ నుండి స్టీల్ ప్లేట్లు,గ్లాసులు తీసుకుని ప్లాస్టిక్‌రహిత సమాజానికి సహకారంగా జన్మదిన వేడుకలను నిర్వహించి ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు.ఈ సందర్భంగా ఎకో క్లబ్ సభ్యుడు మడక మధు మాట్లాడుతూ ఒక్క కుటుంబం వేసే చిన్నమార్పు వందల మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.జన్మదిన వేడుకలు గ్రామానికి పర్యావరణ పాఠం నేర్పిందని అన్నారు.ఎకో క్లబ్ మహాదేవపూర్‌లో 600 ప్లేట్లు,300 గ్లాసులు అందుబాటులో ఉంటాయని మండలంలో ఎలాంటి కార్యక్రమం జరిగినా ఉచితంగా తీసుకుని శుభ్రపరిచి తిరిగి ఇవ్వవచ్చని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీర్ల ప్రభాకర్,మన్విత్ రెడ్డి కుటుంబానికి ఎకో క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఇలాగే మండలంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేసి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో పెండింగ్ అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఎక్సైజ్, ఇతర శాఖలకు సంబంధించి ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు 126 అర్జీలను అందజేశారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. . ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శేషాద్రి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి గుడి ప్రజల సొత్తు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** వెంకటేశ్వర స్వామి గుడిని ప్రభుత్వ డిఎంఎఫ్‌టి రెండున్నర కోట్ల నిధులతో చెరువు శిఖరం భూమిలోనే వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం చేపట్టారని అందులో భాగంగానే దేవదాయ శాఖ స్వాధీనం చేసుకొని ఆలయానికి నూతన ధర్మకర్తలి మండలిని వేయడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య స్పష్టం చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షరాలు వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అనైతిక మని చేసి వ్యాఖ్యల పై వారు స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సొమ్ముతో నిర్మించారు గనుక వెంకటేశ్వర దేవాలయంను ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధీనంలో తీసుకుందని ప్రజల సొత్తు అని, దీనిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు రాజకీయంగా లబ్ధి, సింపతి పొందడం కోసం రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఉన్న దేవాలయాలను అభివృద్ధి చేయడం కోసం మా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వ నుండి 20 కోట్ల నిధులతో కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం తో పాటు నియోజకవర్గంలో ఉన్న ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని అందులో భాగంగానే మంజూరు నగర్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఎండోన్ మెంట్ ఆధ్వర్యంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, టిపిసిసి సభ్యుడు చల్లూరి మధు,కాంగ్రెస్ నాయకులు వెంకీ, సాంబ మూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రావు, ఆలయ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ :** ప్రజావానిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా 190 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరకాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్‌లో లేకుండా దరకాస్తులను ఎప్పటికపుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసి బెన్షాలోమ్,రంగారావు, మహేశ్వర్ రెడ్డి, కోట్యా నాయక్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడమే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించడమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన విద్యా వారోత్సవాలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంఈవోతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకుని సమ్మర్ క్యాంప్ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండీ షన్న, ప్రిన్సిపల్ భాను ప్రసాద్, హెచ్ఎం రాములు,ప్రిన్సిపల్ శేఖర్, అరుణ్ కుమార్, వంశికృష్ణ, పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో జనగణన విజయవంతం చేద్దాం: సర్పంచ్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణను ప్రజల సహకారంతో విజయవంతం చేద్దామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జీపీ వద్ద ఎన్యుమరేట్ల ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయగా వారు మాట్లాడుతూ ప్రజల వివరాలను సవివరంగా నమోదు చేయాలని, అన్ని గృహాలను తప్పక సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఎండీ షన్న, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## దుర్గామాత, పోతరాజు విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొనండి

**ప్రజాపక్షం/ కమలాపూర్:** మండల కేంద్రంలోని గూడూరు రోడ్డుకు ఆనుకోని ఉన్న జర్నలిస్టుల కాలనీ వెనుక ప్రాంతంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దుర్గామాత పోతరాజు దేవాలయంలో విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈనెల 12,13 తేదిలలో రెండు రోజుల పాటు ఉన్నందున గ్రామస్థులు అధిక సంఖ్యలో హజరై విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవాలయ నిర్మాణ దాతలు వెంగళ సహదేవ్ కుటుంబ సభ్యులు కోరారు. తమ తండ్రి కీర్తీశేషులు వెంగళ వీరయ్య జ్ఞాపకార్థం ఈ యొక్క గుడి నిర్మాణాన్ని చేపట్టి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. గతంలో ఇదే ప్రాంతంలో దుర్గామాత దేవాలయం ఉండేదని, ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న ఆ దేవాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టి నూతన విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థులు తప్పకుండా హజరై దుర్గామాత ఆశీస్సులు పొంది కార్యక్రమంను విజయవంతం చేసి అన్నప్రసాదములను స్వీకరించాలని వారు కోరారు.

## గ్రామపంచాయతి భవన నిర్మాణంపై ముఖ్యమంత్రికి లేఖ

**ప్రజాపక్షం/ కమలాపూర్:** గత నాలుగు సంవత్సరాలుగా మండలంలోని మాదన్నపేట గ్రామపంచాయతి కార్యాలయ భవన నిర్మాణం పూర్తిగా కాకపోవడంతో పాలకవర్గం, గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హన్మకొండ జిల్లా కలెక్టర్ ఎంపిఓ, ఎంపిడివో, డిపివో, సిఆర్‌డి హైదరాబాద్ ఎమ్మెల్యే, ఎంపి, పంచాయతి రాజ్ మినిస్టర్ జిల్లా ఇంచార్జీ మినస్టర్లకు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాన్ని అందించిన పట్టించుకున్న పాపాన పోవడం లేదని మాదన్నపేట గ్రామపంచాయతి సర్పంచ్ కత్తి రమేష్ చివరకు సిఎం రేవంత్ రెడ్డి కి లేఖ రాసినట్లు తెలిపారు. ఇప్పటికైన సంబంధించిన అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతి భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సర్పంచ్ కోరుతున్నారు.

## జాన్సీలింగాపూర్‌లో ఉపాధిహామీ కూలీలతో సమావేశం

**ప్రజాపక్షం/రామాయంపేట:** మండలంలోని జాన్సీలింగాపూర్‌లో సోమవారం ఉపాదిహామీ పని కూలీలతో సోషల్ ఆడిట్ డిఆర్‌పి రమ్య సమావేశమై కూలీలతో మాట్లాడారు. ఈసందర్బంగా కూలీలకు అందే రోజువారీ వేతనాల గురించి అడిగి వేసవికాలంలో కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మాస్టర్స్, అటెండెన్స్‌లో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని ఫీల్డ్ అసిసెంటక్‌కు సూచించారు. ఉంచుతామన్నారు .కూలీలు చేసిన పనికి నిబందనల ప్రకారం డబ్బులు చెల్లించే విదంగా చర్యలు తీసుకుంటామన్నా రు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌తో పా టు కూలీలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలలనుంచి వచ్చిన ప్రజల నుంచి 67 దరఖాస్తులను స్వీకరించారు. అందులో భూ భారతి 17, పెన్షన్ 10, హౌసింగ్ 6, ఇతర 36 మొత్తం 67. వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి ఫిర్యాదు దారులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ శ్రీనివాసరావు, డిఆర్ఓ అంబదాసు, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

### జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ముమ్మర ంగా సాగుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ సో మవారం ఒక ప్రకటనలో తెలిపారు. 533 కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో 19206 రైతుల నుండి 90 వేల 685 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని 8326 మంది రైతులకు 96.42 కోట్లు అకౌంట్లో జమ చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శి ంచి కొను గోలు ప్రక్రియ వేగం పుంజుకునేలా చర్యలు చేపడుతున్న ట్లు తెలిపారు. రవాణా సంబంధిత మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## మండలంలో గృహ జనగణన

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** మండల కేంద్రంలో జనగణన గృహ గణన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ సర్వే చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలలో జనగణన గృహ గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశా ల మేరకు జనగణన గృహ గణన కర్యాక్రమాన్ని సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.సమాచారాన్ని తప్పు కాకుండా నిజాలనా తెలపాలన్నారు. అసత్యాలు చెప్పినట్లయితే మీకే న ష్టం జరుగుతుందన్నారు.య్య శ్రీ, సూవాస్, శ్రీ కాంత్ లు పాల్గొన్నారు.

## రైతులను నిలువుశా ముంచుతున్న మిల్లర్లు, పట్టించుకోని ప్రభుత్వం

### తూకం ను ,లోడింగ్‌ను పరిశీలించిన బిఆర్ ఎస్ నాయకులు

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :**మే 11 . రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వరి ధాన్యం సకాలంలో కొనలేని పరిస్థితిలో ఉందని కొన్న పంటను రైస్ మిల్లర్లు కటింగ్ పేరిట రైతులను నిలువున దొచుకుంటున్నారని రైతులను పట్టించుకునే పాపన పోలేదని బిఆర్ ఎస్ పార్టీ ఆధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన పందిల్లలోని రైస్ మిలుల వద్ద దిగుమతి తూకం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకొవడానికి అష్టకష్టాల పడుతున్నారని ఆరోపించారు. కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రోజుల కొద్ది ధాన్యం తీసుకువచ్చి నెలల కొద్ది ఉన్న కొనడం లేదని ఏ గ్రేడ్, బి గ్రేడ్‌లను ఒకే క్యాటగిరి క్రింద లెక్క కామన్ తూకం వేసి రైతులకు ముంచుతున్నారని ఆరోపించారు. నెలల కొద్ది ధాన్యం కొనుగోలు కోసం వేచి చూడవలసిన పరిస్థితి నెలకొనడంతో ఆకాల వర్షాలతో రైతులు పడరాని కష్టలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికై ఆధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం రైతులకు త్రాగు నీరు, నీడ, వర్షం వస్తే ధాణ్యంపై కప్పుకునే టారిపెట్లు ఇచ్చె పరిస్థితి లేదని ఆరోపించారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టి రైతులకు సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో యాస శ్రీనివాస్; రైతులు పాల్గోన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి రేవంతురెడ్డి సర్కార్ అండ

### మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీష్‌బాబు ఆరోపన



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** మే 11 . కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌ను కాపాడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి సర్కార్ ఆండ ఉందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీష్‌బాబు ఆరోపించారు. సోమవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ మైనర్ బాలికలపై అఘాత్యాలకు పాల్పడినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పైఫోక్సో కేసు పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి మూడు రోజులు ఆయినప్పటికిని నేటికి ఆరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని సతీష్‌బాబు ప్రశ్నించారు. హోం శాఖ మంత్రిగా ముఖ్య మంత్రిగా ఆదేశాలతోనే పోలీసులు నేటికి ఆరెస్టు చేయడంలో జాప్యం చెస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసినబాలికల కుటుంబ సభ్యులను పోలీసులు బెదిరిస్తున్నారని ఆన్నారు. ఆలాంటి కేసును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆన్నారు. మంత్రుల కొడుకులకైతే ఒక న్యాయం ఇతరులకు ఒక న్యాయం ఉంటుందాని ప్రశ్నించారు. వెంటనే మంత్రి కొడుకు భగీరథ్‌ను ఆరెస్టు చేసి బండి సంజయ్‌ను మంత్రి పదవి నుండి తోలగించాలని డిమాండ్ చేశారు. లేనిచో చట్టాలపై ప్రజలకు గౌరవం పోతుందన్నారు. ఇప్పటికైన భగీరథ్‌ను ఆరెస్టు చేసి బాధితులకు న్యాయం చేసి న్యాయ వ్యవస్థను కాపడాలని ఆన్నారు. లేని ఎడల బిఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మే 11 నుండి 17 వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆయా పాఠశాలలలో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగినదని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి ఎల్లుపల్లి సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 88.55 లక్షల రూపాయల నాబార్డు నిధులతో మూడు తరగతి గదులు,రెండు బాత్‌రూంలు,ఒక దోబిగాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్,మండల విద్యాశాఖ అధికారి



రాజ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అర్షియా, ఎల్లుపల్లి ఉపసర్పంచ్ నర్సింలు, నాయకులు పయ్యావుల రాములు, ఫయాజ్ తదితరులు పాల్గోన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### ప్రాథమిక సహకర సంఘం చైర్మెన్ బాదె చంద్రం



**ప్రజాపక్షం/రామాయంపేట:** రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ బాదె చంద్రం పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటి పరిదిలోని ఎస్‌సీ కాలనీలో పీఏసిఎస్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజుతో కలిసి ప్రారంబించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ద్యేయంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు తొందరపడి దళారులకు తక్కువ ధరకు దాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దన్నారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బైరం స్వప్న, పుట్టి సందీప్, దేవుని రంజిత్, కోఆప్షన్ సభ్యులు గౌస్, నాయకులు పోచమ్మల గణేష్, బైరం కుమార్, నాయకులు తొంటవాలి యాదగిరి, చింతల స్వామితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ సంఘసేవకుడు



**ప్రజాపక్షం/రామాయంపేట:** పుట్టెడు దు:ఖంలో మునిగిన మృతుని కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిదిలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన చాకలి నారాయణ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ప్రశాంత్ మానవతా దృక్పథంతో స్పందించి 5వేల రూపాయలు స్థానిక సర్పంచు గట్టు సుశీల చేతుల మీదుగా అందజేశారు. కష్టకాలంలో ఆదుకున్న గట్టు ప్రశాంత్ ఉదారతను చూసి గ్రామస్థులు అభినందించారు. ఈసందర్బంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు శంకర్, శ్రీనివాస్, రాంచందద్రం, దయాకర్, బాలమల్లుతో పాటు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ తేరాల శ్రీనివాస్ మృతి

**ప్రజాపక్షం / గజ్వేల్:**కొడకండ్ల మాజీ సర్పంచ్ తేరాల శ్రీనివాస్ మృతి బాధాకరమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వం టేరు ప్రతాప్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మృతుని అ ంతిమ యాత్రలో పాల్గొని ఆయన మాట్లాడారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కు టుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మనోధైంర్య కల్పించారు. నాయకులు పండరి రవీందర్ రావు, అరిగే అశోక్, కోడిత్యాల భా స్కర్, నర్సింలు, కర్ణాకర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల మౌలిక వసతులకు ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** గ్రామీణ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులతో రూ. 10 లక్షల వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించనున్న ప్రహరీ గోడకు సోమవారం ఆయన భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన 90 రోజుల ప్రణాళికలోని 'బడి బాట' కార్యక్రమంలో భాగంగా ఈ కర్యాక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించడంలో భాగంగా పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ క్రాంతి, హౌసింగ్ ఏఈ కౌశిక్, డి ఈ సుభద్ర, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, అసురి మురళి పంతులు, దానం పల్లి నారాగౌడ్, పేట సర్పంచ్ జంగం రేణుకతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జిడబ్ల్యూఎంసి ప్రజావాణి కార్యక్రమం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుండి అందిన ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విభాగాల వారీగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు టౌన్ ప్లానింగ్ 27, ఇంజనీరింగ్ 16, రెవెన్యూ 07, హెల్త్, శానిటేషన్ 8, నీటి సరఫరా 9, మొత్తం ఫిర్యాదులు 67 వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ రాజయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో సిసి రోడ్ల నిర్మాణం వద్ద పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట పురపాలక సంఘ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైన్ టు డ్రైన్ సిసి రోడ్ల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త మాదాసి ప్రవీణ్ అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపుల పూర్తిగా సిసిరోడ్డు నిర్మాణం చేయడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశం లేక బావులు, బోరు బావుల్లో నీటి మట్టం తగ్గుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా లాగే వర్షపు నీటి సంరక్షణ కోసం సోకేజ్ పిట్లు (ఇకుడు గుంతలు) ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.

## దీక్షకుంటలో రైతు ముంగిట్ల శాస్త్రవేత్తలు కార్యక్రమం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయం విశ్వ విద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్త డి వీరన్న, మండల వ్యవసాయ అధికారి నాగరాజు రైతులకు యూరియా వినియోగం తగ్గింపు, సమతుల్య ఎరువుల వినియో గం, నీటి ఆదా పద్దతులపై అవగాహన కల్పించారు. అలాగే పంట మార్పిడి విధానం, సేంద్రీయ వ్యవసాయం, చీడపీడల సమగ్ర నివారణ పద్దతులపై రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు కె దత్త ప్రియ, ఆర్ వర్ష, వ్యవసాయ విస్తరణ అధికారి కె నవీన్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# రోజురోజుకు దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థ

### బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి
### ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
### ఎఫ్డిసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్



**ప్రజాపక్షం / గజ్వేల్:** పోక్సో కేసులో ఇరుక్కున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమ్మక్కై బండి భగీరథను కాపాడుతున్నట్లు విమర్శించారు. అంతే కాకుండా బంగారం కొనొద్దని, పెట్రోల్, డీజిల్ కోసం ప్రజలు తిరిగొద్దని ప్రధాని మోదీ ఆంక్షలు పెట్టడం సిగ్గుచేటని నిలదీశారు. దేశానికి స్వతంత్రం వచ్చి 80 ఏండ్లు దాటుతున్నా ఏ ప్రధాని ఇలాంటి ఆంక్షలు పెట్టలేదని ఎద్దేవా చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి రూపాయి విలువ పతనమే కారణమని ఇందుకు నరేంద్ర మోడీ ప్రభుంత్వ బాధ్యత వహించాలని తెలిపారు. మోదీ ప్రధాని అయ్యాక ఎగుమతులు తగ్గి దిగుమతులు పెరగగా, మొక్కజొన్న, కాటన్ దిగుమతి చేసుకునే దుస్థితి నెలకొందని విమర్శించారు. విదేశీ మాదకద్రవ్యం తగ్గి డాలర్ విలువ పెరిగి, రూపాయి విలువ పతనమై దేశ ఆర్థిక వ్యవస్త రోజురోజుకు దిగజారుతోందని, ఇందుకు మోదీ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి మతపరమైన రాజకీయాలు చేస్తూ లబ్ధి పొందుతూ ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాన్సిలర్లు, నేతలు బొల్లారం ఎల్లయ్య, గంగిశెట్టి రవీందర్, నర్సింగ రావు, నవాజ్ మీరా, బెండే మధు, ఉడెం కృష్ణారెడ్డి శ్రీనివాస్ గుప్త, బొగ్గుల సురేష్, మామిడి శ్రీధర్, కాముని మురళి, కనక సేన, సంతోష్, ప్రతాప్ రెడ్డి, భీమప్ప, అహ్మద్, స్వామి చారి, శివకుమార్ పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కించపరిచే వారిపై చర్యలు తీసుకోవాలి

### బిఆర్ఎస్ నాయకులు సుప్రబాత్‌రావు




**ప్రజాపక్షం/రామాయంపేట:** ప్రజలకు సేవ చేస్తున్న జిల్లా కలెక్టర్‌ను కించపరుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రబాత్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల దాన్యాన్ని కొనుగోలు చేయడంలేదని, మిల్లర్లు పూర్తిగా సిండికేటుగా మారి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిపై కలెక్టర్ కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. నిజాయితిగా పనిచేస్తున్న కలెక్టర్‌కు బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఉన్న సిబ్బంది సహకారంతోనే ఇసుక మాఫియా రెచ్చిపోతుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రామాయంపేటలో ఇసుక సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. రామాయంపేట డివిజన్‌కు ఎమ్మెల్యే కృషి చేయాలని లేకుంటే తిరిగి ఆందోళన చేస్తామన్నారు. పట్టణ రహదారి విస్తరణ 40 ఫీట్లకు తగ్గకుండా చేపట్టాలని సూచించారు. బైపాస్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ హైమద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ఫోటోక్రాల్ పాటించడంలేదన్నారు. గత రెండు రోజుల క్రితం 10వ వార్డులో ఎమ్మెల్యే పర్యటనలో తమ కౌన్సిలర్ మద్దెల మాదవిరమేష్‌కు అవమానం జరిగిందని ఇలాంటి పొరపాట్లు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కమీషనర్ అందరు కౌన్సిలర్లను సమానంగా చూడాలన్నారు. లేకుంటే మున్సిపల్ కార్యాలయం ముందు దర్నా చేపడుతామని అవసరమైతే జిల్లా కలెక్టర్‌కు ఫోట్‌క్రాల్ విషయమై పిర్యాదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మద్దెల రమేష్, యూత్ అద్యక్షులు రొయ్యల నవీన్, హస్నోద్దీన్, దోమకొండ యాదగిరి, అల్లాడి వెంకటి, వినయ్‌సాగర్‌తో పాటు పాల్గొన్నారు.

# జన గణనలో కులగణన, బిసి రిజర్వేషన్ల పై నోరు మెదపని ప్రధాని

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి జన గణనలో కుల గణన, బిసి రిజర్వేషన్స్ తదితర డిమాండ్స్ పై నోరు మెదపకపోవడం బిసిల ఎడల కేంద్ర ప్రభుత్వ నిజ స్వరూపం బయటపడిందని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో విమర్శించారు. దేశ జనగణనలో కులాల గణన , చట్టసభలలో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్ల లో బిసి మహిళలకు సబ్ కోటా, కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ, జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు, తెలంగాణలో విద్యా,ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం తదితర బిసిల న్యాయమైన డిమాండ్స్ పై సమాధానం చెప్పాలన్నారు. బిసి సంఘాలు అడిగిన ప్రశ్నలపై ప్రధాని స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన సభలో 40 నిమిషాలు ప్రసంగించిన ప్రధాని దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిల ఊసే ఎత్తకపోవడం గమనార్హమన్నారు. బిసిలకు చేసిన వాగ్దానాలను అమలు జరపకుండ వంచించండంలో మోదీని మించిన వారెవరు లేరన్నారు. ప్రజలంతా పొదుపును పాటించాలని, ప్రయాణాలు తగ్గించుకోవాలని ఉచిత సలహాలు ఎన్నో ఇచ్చిన ప్రధాని తాను మాత్రం గతంలో ఏ ప్రధాని చేయని విధంగా విదేశీ ప్రయాణాలు విపరీతంగా చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగించడం సబబేనా అని ప్రశ్నించారు. బిసిలకు అన్యాయం చేస్తున్న మోదీ పర్యటన నిరసిస్తూ హైదరాబాద్ అసెంబ్లీ ఎదురుగా అమరవీరుల స్తూపం వద్ద జరిగిన నిరసన కార్యక్రమం తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ చోట్ల నిరసన కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేసిన బిసి శ్రేణులకు అభినందనలు తెలియజేశారు. రాజ్యాధికారంలో న్యాయమైన వాటాతోపాటు ఇతర డిమాండ్స్ ను సాధించుకోవడానికి రానున్న కాలంలో రాజకీయాలకతీతంగా అన్ని బిసి సంఘాలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## పదో తరగతి మండల టాపర్‌కు రవీంద్ర భారతీలో సన్మానం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** హైదరాబాదులో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే ప్రతిభా పురస్కారానికి చికోడ్ లింగయ్య పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి వెల్లడించారు. ఇందులో భాగంగా సోమవారం రవీంద్ర భారతిలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థి హర్షవర్ధన్ రెడ్డిని ప్రముఖులు సన్మానించారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో హర్షవర్ధన్ రెడ్డి పాపన్నపేట మండల్ టాపర్ గా నిలిచాడు. అయితే రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్ గా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సోమవారం రవీంద్రభారతిలో సన్మానం నిర్వహించినట్లు పాఠశాల గజిటెడ్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి వివరించారు.

## సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం శివ్వంపేటలోని ముద్దగల్ల కవిత నరేష్ దంపతులు ప్రభుత్వం ద్వారా మంజూరైన నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మాధవరెడ్డి, వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మి కాంతం, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు బుర్ర మురళీగౌడ్, వారాల గణేష్, బిచ్కుంద అంజయ్య, బిజిలిపురం సత్తయ్య, ప్రభులింగంగౌడ్, మాజీ కోఆప్షన్ దావూద్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు ఎక్కువ.. సౌకర్యాలు తక్కువ

**ప్రజా పక్షం/ చెన్నారావుపేట :** భక్తులు ఎక్కువ.. సౌకర్యాలు తక్కువ అన్నట్లు ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. చెన్నారావుపేట గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ఉంది. ఇదే దేవాలయంలో ప్రతి ఏటా వందల సంఖ్యలో హనుమాన్ మాలలు వేస్తున్నారు. కాగా రోజురోజుకు పెరుగుతున్న భక్తితో భక్తులకు దేవాలయంలో మాత్రం కనీస సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్న గ్రామంలో పెద్దపెద్ద నాయకులు వచ్చి కోరికలను తీర్చమని కోరి వెళ్తున్నారే తప్ప దేవాలయం అభివృద్ధి చేద్దామని ఎవరు కూడా ముందుకు రావడంలేదని గ్రామస్తులు చెప్తున్నారు. ప్రధానంగా హనుమాన్ మాలలు వేసినప్పుడు కాలు కడుగుదామంటే పాకురు పట్టిన నీళ్లతో కడగవలసిన పరిస్థితి నెలకొందని హనుమాన్ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇదే దేవాలయానికి పురాతన నుంచి ప్రత్యేక చరిత్ర ఉంది. ఇప్పటికైనా దేవాలయానికి అభివృద్ధి కోసం గ్రామంలో ఉన్న వివిధ పార్టీల నాయకులు కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## హనుమాన్ దీక్ష అత్యంత పవిత్రమైంది

**ప్రజాపక్షం/రాయపర్తి:** హనుమాన్ దీక్ష ఆధ్యాత్మికంగా అత్యంత పవిత్రమైందని బిఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో హనుమాన్ దీక్షాపరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల ధరించిన రోజు నుండి ప్రతి రోజు పవిత్రంగా ఉండాలని అన్నారు. హనుమాన్ మాలాదారులు నియమ నిష్టలతో 41 రోజులు ఆంజనేయస్వామిని పూజించి స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు, పోతుల కొమురమాళ్లు, పొన్నం కుమార్, ఆంజనేయ స్వామి భక్తులు, పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమం



ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ మాలాధారుల ఇరుముడి 41 రోజుల దీక్ష విరమణ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగగా, భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హర్షప్రసాద్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, ఆలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఆలయ ఎక్స్ అఫిషియో సభ్యులు బూర్గుపల్లి భవి శాస్త్రి, రజిని శాస్త్రి, వార్డు సభ్యులు రామారావు, శిరీష రాము, ముద్రబోయిన శ్రీకాంత్‌తో పాటు పలువురు గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు. స్వామివారి అనుగ్రహంతో గ్రామంలో శాంతి, హారతులు సమర్పించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.

## హరిత సేవలకు అంతర్జాతీయ గుర్తింపు

ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ సమ్మయ్యకు 2026 సంవత్సరానికి గాను అమెరికాలోని లూసియన్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డును ప్రకటించింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి, చెట్ల సంరక్షణలో విశేష కృషి చేస్తున్న సమ్మయ్య సేవలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ నెల 17న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు సమ్మయ్యకు అవార్డును అందజేయనున్నారు. ఈ సందర్భంగా అవార్డు రావడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్‌కు సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి



ప్రజాపక్షం/రాయపర్తి:విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్య వారోత్సవాలలో పాల్గొని ఐఎఫ్‌పి, ఐడిపి ప్యానెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు. కష్టపడి చదివినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయ కుమారి, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య



ప్రజాపక్షం/ నర్సంపేట : మొక్కల కొనుగోలు కేంద్రాన్ని పెంచాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. నర్సంపేట ఆర్డీఓ కార్యాలయంలో ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాలు పెంచాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయ సిబ్బంది అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా మొక్కజొన్న రైతులు మండలానికి ఒకటి రెండు కేంద్రాలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం వల్ల కొనుగోలు కేంద్రాలకు మక్కలు తీసుకొచ్చిన రైతాంగం కాంటాలు కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరిగి అధిక దిగుబడులు, మొక్కజొన్న పంట వచ్చిందని ప్రభుత్వం ముందుచూపు అంచనా లేకుండా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు పెంచి రైతాంగం పండించిన మొత్తం మొక్కజొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రబీ వరి పంట కోతకొచ్చిందని, ఈ రకంగా రైతు నిలువు దోపిడికి గురవుతున్నారని అ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమార్ స్వామి, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న, జినుకల చంద్రమౌళి, బెంబెలి మలహలరావు, రుద్రారపు లక్ష్మి, జగన్నాథం, కార్తీక్, ఉదయగిరి సరిత, యాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమం పేరుతో అవినీతి అక్రమాలు

ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




ప్రజాపక్షం / నర్సంపేట : రాజకీయ విలువలను విస్మరించి ప్రజా సంక్షేమం పేరుతో అవినీతి అక్రమాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఓంకార్ ఆశయ సాధనతో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో పార్టీ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పేరుతో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి ఆచరణలో హామీలను అమలు చేయకుండా తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తూ అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరుగాల ం కష్టపడుతున్న కనీస అవసరాలు తీరక పేద మధ్యతరగతి ప్రజలు పెరిగిన ధరలతో అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని మరోవైపు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర రాక రైతులు నిండా మునుగుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి నీతిగా నిఈనెల 12న నర్సంపేట సిటిజన్ క్లబ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐఎఫ్టిఎస్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుప్త నిధుల కోసమే కాకతీయుల నాటి శివాలయం కూల్చివేత

రూ.500 కోట్ల టెండర్ కుంభకోణంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు



ప్రజా పక్షం / ఖానాపురం(నర్సంపేట) : గుప్త నిధుల కోసమే కాకతీయుల నాటి శివాలయం కూల్చివేత, ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో అర్ధరాత్రి తవ్వకాలు జరిపారని, రూ.500 కోట్ల టెండర్ కుంభకోణం జరిగిందని మా జీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. వరంగల్ జి ల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం అ శోక్ నగర్ గ్రామంలో 800 ఏళ్ల చరిత్ర కలిగిన కాకతీయు ల నాటి మట్టికోట శివాలయం ధ్వంసం కావడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలయాన్ని కూల్చివేసిందని ఆయన ఆరోపించారు. ధ్వంసమైన ఆలయాన్ని పరిశీలించిన అనంతరం స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్‌లతో కలిసి హరీశ్ రావు విలేఖరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనలో బడులు మాత్రమే కాదు, గుడులు కూడా కూలుతున్నాయని అని ఆయన విమర్శించారు. రాత్రి 12 నుంచి 1 గంట మధ్య గర్భ గుడి కింద 24 అడుగుల లోతులో భారీ గుంత తవ్వారని, ఇది స్కూల్ నిర్మాణం కోసం కాదని, గుప్త నిధుల వేట కోసమే జరిగిందన్నారు. పురావస్తు శాఖ జిల్లా అధికారి ఇప్పటికే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, బీఆర్ఎస్ హయాంలో ధరణిలో దేవాలయ భూమిగా నమోదైన స్థలం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూభారతిలో ప్రభుత్వ భూమిగా ఎలా మారిందని ప్రశ్నించారు. గుడి ఉన్నచోట బడి కట్టొచ్చు కానీ గుడినే కూల్చడం ఎందుకు అంటూ ఆయన ప్రశ్నించారు. స్కూల్ నిర్మాణానికి చుట్టుపక్కల విస్తారంగా స్థలం ఉన్నప్పటికీ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకుని కూల్చివేశారని ఆరోపించారు. 1958 పురావస్తు చట్టం ప్రకారం వందేళ్లు దాటిన కట్టడాలు ఆర్కియాలజీ శాఖ పరిధిలోకి వస్తాయని, హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న 76 ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో అన్ని పనులు 4.86 శాతం నుంచి 4.99 శాతం ఎక్సెస్‌కే ఇవ్వడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. నర్సంపేట ప్యాకేజ్‌లో రూ.136 కోట్ల పనిని రూ.142 కోట్లకు కేటాయించారని, మొత్తం టెండర్ల ద్వారా సుమారు రూ.494 కోట్ల ప్రజాధనం దోపిడీ జరిగిందని ఆరోపించారు. కాంట్రాక్టర్లు నా మనుషులైతే వెంటనే టెండర్లు రద్దు చేయండి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. పురావస్తు శాఖ ఫిర్యాదు ఆధారంగా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, తవ్వకాలలో ఉపయోగించిన యంత్రాలను సీజ్ చేయాలని, బాధ్యులను అరెస్ట్ చేయాలని, చారిత్రక శివాలయాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని, గుప్త నిధుల తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సివిసి, విజిలెన్స్ సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## విద్యార్థులకు వేసవిలో ఉచిత సమ్మర్ క్యాంపు




ప్రజాపక్షం/ నర్సంపేట : విద్యార్థులకు వేసవిలో ఉచిత సమ్మర్ క్యాంపును ప్రభుత్వం నిర్వహిస్తున్నందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీలక్ష్మీ రామనంద్, మండల విద్యాశాఖాధికారి కొర్రసారయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంగెపు స్వరూపలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ అధికారి నిర్ణయం మేరకు వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి బహునూతుల రంగయ్య నాయుడు సూచనలో నర్సంపేట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్(బాలికల) పాఠశాలలో(పిఎంఎస్‌హెచ్‌శ్రీ) ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రేజింగ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంప్ వారు ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ విద్యార్థుల కోసం విద్యతోపాటు ఆటపాటలు, కలర్స్ తో బొమ్మలు గీయడం, సంగీత నృత్యాలు, యోగా పేపర్స్‌తో సృజనాత్మక హస్తకళ నైపుణ్యాలను పెంపొందించే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు వేసవి సెలవులను విజ్ఞాన దాయకంగా ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సమ్మర్ క్యాంపు శిక్షణ శిబిరం మే 11 నుండి మే 25వరకు 15 రోజులు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 08 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందిస్తామని, విద్యార్థులకు క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో శిక్షణ ప్రత్యేక ఉపాధ్యాయులు అరుణ కుమారి, రాజేష్, కందుల స్వామి, రమేష్, మల్లయ్య, వాణి, సురష్ కుమార్, మ్యూజికల్ టీచర్ నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా టైలర్లకు కుట్టు మిషన్లు, రుణాలు అందించాలి




ప్రజాపక్షం/ నర్సంపేట : బిసి సంక్షేమ శాఖ ద్వారా అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సి,ఎస్టి,బిసి, మైనార్టీ, ఓసిలలోని పేద మహిళా టైలర్లందరికీ ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించాలని బీకెఎం జిల్లా కార్యదర్శి అక్క పెల్లి రమేష్,, ఏఐటీయూసీ వృత్తిదారుల సాయ మార్కెట్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్ , బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి జిల్లా నాయకులు ఇల్లందుల సాంబయ్య ల డిమాండ్ చేశారు. అనంతరం ఏఐటియూసి అనుబంధ చేతి వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిఓ రాంమోహన్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లు మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణలో సర్టిఫికెట్ పొందిన వారు, వితంతువులు నిరుపేదలకు నియోజకవర్గానికి పూర్తి సబ్సిడీతో 1000 ఆటోమెటిక్ కుట్టు మిషన్లు అందించనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన దరిమిలా నియోజకవర్గానికి 1000మందికి కాకుండా ఎంతమంది లేడీ టైలర్లు ఉంటే అంత మందికి ఎస్సి, ఎస్టి, బిసి, ఓసిలలోని నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేసే విధంగా ఈ పథకాన్ని రూపొందించాలని అన్నారు. మహిళా టైలర్లందరికీ క్లాత్, స్టిచ్చింగ్ మెటీరియల్ కోసం బ్యాంకుల ద్వారా లక్షరూపాయల వరకు సబ్సిడీ ఋణాలు అందించి మహిళా టైలర్ వృత్తిని బలోపే తం చేయాలన్నారు. ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ఈ ఏడాది నుంచి పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని చిన్న పిల్లల డ్రెస్‌లకు రూ.100లు, పది సంవత్సరాల పైనున్న విద్యార్థులకు రూ.200 లు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్ళు గుంటోజు పూజ కాజిపేట అనిత ముత్యాల పద్మ,కామిశెట్టి లత గుంటోజు మౌనికఇప్ప సమత వంగపండ్ల కృష్ణవేణి గొడిశాల శ్రావ్య మంద అనిత కాట్యార్య సిం ధూజా తదితరులు పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## అజరలో మెరుగైన సేవలను అందించేందుకే సిఎంఇ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ములుగు రోడ్ లో గల అజర హాస్పిటల్స్ విజయవంతంగా "ది డయాగ్నస్టిక్ ఎడ్జ్ – ఫ్రమ్ ల్యాబ్ టు లైఫ్‌సేవింగ్" అనే శీర్షికతో కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సీఎంఈ) కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం వైద్య నిపుణులలో వైద్య జ్ఞానాన్ని పెంపొందించడం, సాక్ష్యాధారిత క్లినికల్ పద్ధతులను ప్రోత్సహించడం. ఈ కార్యక్రమంలో వివిధ వైద్య విభాగాల నిపుణులు పాల్గొని, ఖచ్చితమైన నిర్ధారణ రోగుల చికిత్సలో, క్లినికల్ ఫలితాలలో ఎలా కీలక పాత్ర పోషిస్తుందో చర్చించారు.ఈ సీఎంఈ కార్యక్రమంలో ర్యాపిడ్ డయాగ్నస్టిక్స్, సెప్సిస్ మేనేజ్‌మెంట్, ల్యాబ్ క్వాలిటీ, యాంటీమైక్రోబియల్ స్టీవర్డ్‌షిప్, క్లినికల్ నిర్ణయాలలో డయాగ్నస్టిక్స్ ప్రభావం వంటి ముఖ్యమైన అంశాలను వివరంగా చర్చించారు. ప్రముఖ వక్తలు తమ అనుభవాలు, తాజా అభివృద్ధులు, ప్రాక్టికల్ క్లినికల్ ఉదాహరణలను పంచుకుని, పాల్గొన్న వైద్యుల అవగాహనను మరింత బలోపేతం చేశారు.ఈ అకాడెమిక్ కార్యక్రమం ద్వారా అజర హాస్పిటల్స్ ట్రైసిటీస్ పరిధిలోని వైద్యులు, ఆరోగ్య సేవా నిపుణులకు విలువైన అధ్యయన వేదికను అందించింది. నిరంతర వైద్య విద్య, విభాగాల మధ్య సమన్వయం, నవీకరించిన క్లినికల్ జ్ఞానం ద్వారా సురక్షితమైన, వేగవంతమైన, మెరుగైన రోగి సేవలను అందించడంపై ఈ కార్యక్రమం ప్రత్యేక దృష్టి సారించింది.

## పాలిటెక్నిక్ ఆలమ్నీ బిల్డింగ్ నిర్మాణానికి సాంకేతిక విద్యాశాఖ అనుమతి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం సోమవారం కళాశాల ప్రాంగణంలో జరిగింది. అలుమ్ని భవనం నిర్మాణం కోసం కళాశాల ప్రాంగణంలో 4.6 గుంటల స్థలాన్ని సాంకేతిక విద్యాశాఖ అనుమతితో కళాశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు, సంఘ సభ్యులకు అధికారికంగా అందజేశారు. అలుమ్ని సంఘానికి స్థలం కేటాయించినందుకు సంఘ సభ్యులు కళాశాల ప్రిన్సిపాల్ కి, సాంకేతిక విద్యాశాఖ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ స్థలంలో త్వరలో అలుమ్ని భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమావేశంలో నిర్ణయించారు. ఆలమ్ని భవనాన్ని అద్భుతంగా నిర్మించుకునుటకు పూర్వ విద్యార్థులందరూ సహకరించాలని ఎగ్జిక్యూటివ్ కమిటీ తరుపున విజ్ఞప్తి చేసారు.అనంతరం, ఇటీవల ఈసెట్ ఆంధ్రప్రదేశ్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన కళాశాల విద్యార్థులను పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సమావేశం అనంతరం, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులంతా కలిసి సాంకేతిక విద్యాశాఖ ఆలమ్నీ బిల్డింగ్ నిర్మాణంకొరకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఇ.వి.శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కోశాధికారి ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఈ శ్రీనివాస్ రావు, సహాయ కార్యదర్శులు మహేందర్, వసంత్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శశి, సంఘ వ్యవస్థాపక సభ్యులు, ముఖ్య సలహాదారులు టీఎన్ స్వామి, ప్రకాశ్, మధుసూధన్ రావు, కార్యవర్గ సభ్యులు శ్యామ్ కుమార్, అంబాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కాకతీయుల పాలనా విశిష్టత

## తెలిపేందుకే కాకతీయ కళల జాతర




**ప్రజాపక్షం/హనుమకొండ :** చేతన కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 13,15, 17 తేదీలలో కాకతీయ కళల జాతర (ఓరుగల్లు మహా సాంస్కృతిక సమ్మేళనం) కార్యక్రమము నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక సభ్యులు ఆకుల నాగేశ్వర్ తెలిపారు. సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వర్ మాట్లాడుతూ. వెయ్యి ఏళ్ల ఘన చరిత్ర కలిగిన కాకతీయ రాజుల పరిపాలన విశిష్టత, కళావైభవం, ధీరత్వం దాతృత్వం, అలాగే గొలుసుకట్టు చెరువుల నిర్మాణం , వంటి అంశాలు, భారతదేశంలోనే అత్యంత ప్రాచీన నగరమైన ఓరుగల్లు కళలకు పుట్టినిల్లు, పేరిణి, జానపదాలకు నిలయమైన, ఈ గడ్డమీద కాకతీయ కళల జాతర నిర్వహించడం, నేటి తరానికి ఈ కార్యక్రమం పరిచయం చేయడం కోసం చేస్తున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ప్రజలంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి మొదటి రోజు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, కూడ చైర్మన్ వెంకటరామిరెడ్డి, శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్, రెండవ రోజు కాకతీయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, మాజీ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్,మాజీ శాసనసభ్యుడు వినయ్ భాస్కర్, కొండ సురేఖ, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, తూర్పు మాజీ శాసనసభ్యుడు నన్నపనేని నరేందర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## మక్కలు, ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జిల్లా కలెక్టరేట్ ముందు రైతుల సమస్యలపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి హనుమకొండ సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి,జిల్లా నాయకులు ఏం చుక్కయ్య ప్రసంగించారు. జిల్లాలో రైతుల మొక్కలు ధాన్యం మార్కెట్ యార్డులలో రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతుందని, జిల్లా అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన రైతుల పంటలను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్ లో రైతులు అమ్మకాలు చేపట్టినాక ట్రాన్స్ పోర్ట్ సమస్య, హమాలీల సమస్య పేరుతో రోజుల తరబడి ధాన్యాన్ని మక్కాల్ని మార్కెట్లోనే ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, గన్ని సంచుల కొరత కూడా తీవ్రంగా ఉందని, ముందుచూపు లేని రాష్ట్ర ప్రభుత్వం రైతుల్ని కొనుగోలు చేసుకోమని డబ్బులు ఇస్తామని చేతులెత్తేసినటువంటి పద్ధతి సరికాదని, రాష్ట్ర ప్రభుత్వము సమర్థవంతంగా వ్యవహరించలేదని ఇది ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని, రైతులకు తీవ్ర అసౌకర్యాలు ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బోట్ల చక్రపాణి, సారంపల్లి వాసుదేవరెడ్డి,తేలూరి ఉప్పలయ్య, వాంకుడోత్ వీరన్న నాయక్,మంద సంపత్, కాడబోయిన లింగయ్య, దొగ్గెల తిరుపతి, గుమ్మడి రాజుల రాములు,సిపిఎం మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, రాధిక, ఆలకుంట్ల మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్టార్ టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హన్మకొండ జిల్లా గోపాల్ పూర్, భీమారం ప్రాంతాలలో నివాసం వుండే పిఆర్ టీయు నేపథ్యం వున్న ఉపాధ్యాయులు స్టార్ టీచర్స్ అసోసియేషన్ గా ఏర్పడి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా బలభక్తుల పరిపూర్ణ చారి,ప్రధాన కార్యదర్శిగా బిళ్ళ రఘునాథ రెడ్డి, కోశాధికారిగా బానోత్ కృష్ణ, ఉపాధ్యక్షులు గా ధరావత్ సర్వన్ ప్రచార కార్యదర్శిగా కామిడి సతీష్ రెడ్డి, కార్యదర్శిగా బాబు, ఆడిటర్స్ జి.అనిల్ కుమార్,కే ఏకాంబరం లు ఎన్నిక అయ్యారు.నూతన కమిటీ ప్రతినిధులు పరి పూర్ణా చారి రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ ఒకరి కష్ట సుఖాల్లో మరొకరు భాగం కావడానికి ,వినోదం కోసం విహార యాత్రలు వెళ్లడానికి ,ఆయా మండలాలలో పిఆర్ టియు సంఘం ను బలోపేతం చేయుటకు ఎస్ టీఏ సంఘం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొత్తం 30 మంది సభ్యులు ఉన్నారని అన్నారు నూతన కమిటీని సభ్యులు శాలువాలతో సన్మానించారు .

## మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని నల్లగుంట గ్రామం లో శ్రీ సీతరామ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం లో ఘనం గా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ను మాల ధారణ స్వాములు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ గ్రామ పెద్దలు మందల వెంకట రమణ రెడ్డి లు ప్రారంభించడం జరిగింది.గ్రామం లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు నాగుల రవి స్వామి,రామగిరి శ్రీను స్వామి,స్వాములు కాంతాల తిరుపతి స్వామి, బండి దేవేందర్ స్వామి, సతీష్ స్వామి,విజయ్ స్వామి,తడక మొగిలి స్వామి,మోహన్ స్వామి,రమేష్ స్వామి,సురేష్ స్వామి బండి నర్సయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కట్కూరి స్వామికుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**ప్రజాపక్షం/ఐనవోలు :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కొండపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కట్కూరి స్వామికి గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆసుపత్రికి వెళ్లి స్వామిని పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే నాగరాజు, ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి స్వామికి అత్యుత్తమ వైద్యం అందించాలని కోరారు. ఆయన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పిన్నింటి అనిల్ రావు, హన్మకొండ జేబిఎం చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి తో పాటు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను కలిసిన మల్లం కుమార్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన మల్లం కుమార్ సోమవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణను, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు నాయకత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లం కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు. అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు.

## కూరపాటిని సన్మానించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** రాష్ట్ర తెలుగు అకాడమీ ఛైర్మన్ గా నియామకమైన సందర్భంగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి మెమెంటో అందించి గౌరవించారు.తెలంగాణ ఉద్యమంలో కూరపాటి పాత్ర అనిర్వచనీయమైనదని కొనియాడారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ నియామకానికి సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, ఎంఎల్ఏలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు వేముల నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. ప్రొఫెసర్ వెంకటనారాయణ నియామకంతో ఉద్యమకారులకు ఒక భరోసా లభించిందని అన్నారు.

## ఎన్యుమరేషన్ పై పర్యవేక్షణ..

**ప్రజాపక్షం /నడికూడ :** నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామంలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్ ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి లావణ్య,సూపర్‌వైజర్ మోడెం రాజేందర్ బాబు,కరోబార్ రమేష్ పాల్గొనగా గ్రామంలోని పలు ఎన్యుమరేషన్ బ్లాక్‌లను సందర్శించి ఎన్యుమరేటర్ల పనితీరును స్వయంగా పర్యవేక్షించారు.వివరాల నమోదులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సమాచార సేకరణలో పాటించాల్సిన కచ్చితత్వంపై ఎన్యుమరేటర్లకు సలహాలు,సూచనలు చేశారు.

